# అభిమాని

## అజీజ్

కుమారి సంధ్యారాణి
ఇంటి నెం. 3-1-146,
జగదాంబ సెంటర్.

శ్రీ పుష్పనాథ్‌గారికి, నమస్తే!

అద్వితీయమైన మీశక్తి సామర్థ్యాలతో మన దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించి పెట్టిన, విశ్వవిఖ్యాత క్రికెట్ ఛాంపియన్‌గా మీకు ప్రపంచ వ్యాప్తంగా ఎందరో అభిమానులు ఉండవచ్చు. కానీ, మిమ్మల్ని నేను అభిమానిస్తున్నంత తీవ్రంగా మరెవ్వరూ అభిమానించి ఉండరు!

అందుకు కొన్ని క్లుప్తమైన ఉదాహరణలు ఈ కింద పొందుపరుస్తున్నాను. ఆ మధ్య బొంబాయిలో ఆస్ట్రేలియాతో మనవాళ్ళు టెస్ట్ మ్యాచ్ ఆడబోతున్నారని పత్రికల్లో చదవగానే నాన్నగారితో పోరి, ఒకరోజు ముందు బొంబాయికి ప్లేన్ టికెట్స్ రిజర్వ్ చేయించాను. నాన్నగారికి ఏ ఆటలోనూ అటే ఆసక్తి లేదు. బిజినెస్ గేమ్‌లో తప్ప!

కేవలం నాకు తోడుగా రావడానికే ఆయన తన ముఖ్యమైన అపాయింట్ మెంట్సన్నీ రద్దు చేసుకోవలసి వచ్చింది. ఆ మ్యాచ్‌లో మీరు చేసిన బ్యాటింగ్ దృశ్యాలు ఇప్పటికి నా కళ్ళల్లో మెదులుతూ ఉంటాయి. మీ బ్యాటింగ్ ధాటికి తట్టుకోలేక ఆటీమ్ బౌలర్లు నీరు గారి పోతుంటే చూసి, పరిసరాలు మరిచి కేరింతలు కొట్టకుండా ఉండలేక పోయాను.

ఆ ఆటలో వాళ్ళు చిత్తుగా ఓడిపోడానికి ముఖ్య కారకులు మీరేనంటే అందులో పెద్ద అతిశయోక్తిలేదు! ఫైనల్. రోజు, మ్యాచ్ ముగిశాక నాన్నగారు ఎంత వారిస్తున్నా వినకుండా ప్రాణాలకు తెగించి, ఆ జన సముద్రాన్ని చీల్చుకుంటూ మీవరకు చేరి, మీ ఆటోగ్రాఫ్ తీసుకున్నాను.

రోజూ నాలాంటి ఎందరికో ఆటోగ్రాఫ్ లిచ్చే మీకు నేనెలా గుర్తుంటానులెండి! ఆ తరువాత, బెంగుళూర్‌లో ఒకసారి పాకిస్తాన్‌తో మన టెస్ట్ మాచ్ ఉందని తెలిసి, మళ్ళీ ఇంటిలో పేచీ మొదలెట్టాను. ఐతే, ఈసారి మావాళ్ళు ససేమిరా ఒప్పుకోలేదు. కారణం, తలిదండ్రులకు నేను ఏకైక సంతానాన్ని. ఒంటరిగా దూరప్రయాణాలు చెయ్యనివ్వరు.

ఈసారి సత్యాగ్రహం, అలకపాన్పు ఏవీ ఫలించక పోయేసరికి ఓ ఆలోచన మెరుపులా తట్టింది నాకు, బెంగుళూర్‌లో మానాన్న ఆప్త మిత్రుడొకాయనున్నాడు, ఆయన కూతురు నా స్నేహితురాలు. ఆమెకు నా పథకం వివరిస్తూ ఓ ఉత్తరం రాశాను. ఉత్తరం అందిన తక్షణం ఆమె అక్కడినుంచి, డాడీ సీరియస్‌గా ఉన్నారు. త్వరగా రండని ఓ టెలిగ్రాం ఇచ్చింది. ఆ టెలిగ్రాం అందగానే నాన్న తక్షణం బెంగళూరు బయలుదేరడానికి సిద్ధమయ్యాడు. ఆ సాకుతో నేనూ సామాను సర్దుకున్నాను.

తీరా అక్కడికి వెళ్ళాక, అసలు విషయం తెలిసి అందరూ గొల్లుమన్నారు! నాన్న దగ్గర నాకు చాలా చనువుంది. ఏమీ అనలేదు. ఆవిధంగా బెంగళూర్ టెస్ట్ మ్యాచ్‌కూడా ప్రత్యక్షంగా చూడగలిగాను. ఆ మ్యాచ్‌లో మీ ఫాస్ట్ బౌలింగ్ పాకిస్తానీ బ్యాట్స్ మెన్లని అదర గొడుతోంటే నా ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. చిత్రమేమిటంటే ఆ మ్యాచ్ పుణ్యమా అని మానాన్న కూడా క్రికెట్ పిచ్చి పట్టుకుంది!

అందుకు ఉదాహరణ, కలకత్తా ఇడెన్ గార్డెన్స్‌లో మళ్ళీ టెస్ట్ మ్యాచ్ ఉందని తెలీగానే నేను చెప్పక ముందే ఆయన నన్ను కలకత్తా తీసికెళ్ళారు. బొంబేలో ఇంగ్లండ్ టీమ్‌తో జరిగిన మన సిల్వర్ జూబ్లీ టెస్ట్ మ్యాచ్ కూడా మేమిద్దరం కలిసే చూశాం.

అందులో మీరు చేసిన స్పిన్నింగ్ ఎంతో అద్భుతంగా ఉన్నా, మనం ఓటమి చవిచూడవలసి వచ్చినందుకు నా మనసు వికలమై, ఆ రాత్రంతా నిద్ర పట్టలేదంటే నమ్మండి! నేనే అంతగా చలించిపోతే, ఆ రోజు మీరెంత బాధపడి ఉంటారో ఊహించలేను. ఐనా, ఆట అన్న తరువాత గెలుపూ ఓటములు ఎవరో ఒకర్ని వరించక తప్పవు కదా?

విదేశాల్లో మీరు ఆడుతున్నప్పుడల్లా ట్రాన్సిస్టర్ నా చెవిని అనుకునే ఉంటుంది. అన్న పానాదులు మాని ఆ కామెంట్రీలు వింటూ కూర్చుంటాను. ఆ కామెంట్రీలు వింటూ ఆటను ప్రత్యక్షంగా చూస్తున్నట్టే అనుభూతి చెందుతాను. తెల్లని దుస్తుల్లో హాలీఉడ్ హీరోలని తలదన్నే మీ ఆకృతి, సుందర రూపం నాకనుదోయిలో కదులుతూనే ఉంటుంది!

అసలు విషయం చెప్పకుండా ఈ చేంతాడు ఉపోద్ఘాతం ఏమిటని బోరవుతున్నారా? ఐతే, అసలు విషయానికి వస్తాన్లెండి. మీరంటే మరీ ఇంత ఇదై పోయే నేను మిమ్మల్ని అభిమానిస్తున్నానా? లేక ప్రేమిస్తున్నానా? అని ఎన్నోసార్లు తెగ ఆలోచించాను. చివరికి,

**ఏ యువతీ ఇంత నిర్భయంగా, నిర్మొహమాటంగా తన మనసులోని విషయాలు విప్పి చెప్పదు ఐతే, మనిద్దరం కొన్ని యోజనాల మైళ్ళ దూరంలో ఉన్నాంగనక, ఇంత నిబ్బరంగా రాయగలుగుతున్నాను ఈ ఉత్తరం చూడగానే ఏసంగతీ తెల్పుతూ జవాబిస్తారని ఆశిస్తున్నాను**

మిమ్మల్ని ప్రేమించడమే కాదు, ఆరాధిస్తున్నానని కూడా తెలిపోయింది.

అగ్ని సాక్షిగా మీతో ఏడడుగులు వేసి, మీ సహధర్మ చారిణిగా, తోడునీడగా మారి నా జన్మ ధన్యం చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. అందుకే, ఈ ఉత్తరం రాయడానికి సాహసిస్తూ నా ఫోటో జతచేసి, వ్యక్తిగత వివరాలు తెల్పుతున్నాను.

నా వయసు ప్రస్తుతం 23. బి. ఎస్. సి. గ్రాడ్యుయేట్‌ని. గత సంవత్సరం ఇక్కడి రోటరీక్లబ్ వారునిర్వహించిన అందాలపోటీలో 'మిస్ వైజాగ్'గా ఎన్నికయ్యాను. ఎత్తు ఐదడుగుల నాలుగంగుళాలు, లేగులాబీ రంగు, సాహిత్యం పట్ల ఆసక్తి ఉంది. ఈ మధ్యే హోమ్ సైన్స్ కూడా పూర్తి జేశాను.

వంట చెయ్యగలను. ముఖ్యంగా, ఇంగ్లీష్, చైనీస్ నాన్ విజిటేరియన్ డిషెస్ అద్భుతంగా చెయ్యగలను. పాప్ సంగీత మంటే చెవి కోసుకుంటాను డ్రైవింగ్ కూడా వచ్చు. ప్రత్యేకంగా ఇంట్లో నా కోసం ఫియట్ కారుంది. సుమారు పది లక్షల ఆస్తికి ఏకైక వారసురాలిని నేనే!

ఏ యువతీ ఇంత నిర్భయంగా, నిర్మొహమాటంగా తన మనసులోని విషయాలు విప్పి చెప్పదు. ఐతే, మనిద్దరం కొన్ని యోజనాల మైళ్ళ దూరంలో ఉన్నాంగనక, ఇంత నిబ్బరంగా రాయగలుగుతున్నాను. ఈ ఉత్తరం చూడగానే ఏ సంగతీ తెల్పుతూ జవాబిస్తారని ఆశిస్తున్నాను. మీ జాబు కోసం ఒళ్ళంతా కళ్ళు చేసుకుని అభిసారికలా నిరీక్షిస్తుంటానని మర్చిపోరు కదూ?


మీ

సంధ్యారాణి

హైద్రాబాదు,
10-7-81

క్షమించండి. విశాఖపట్నం నించి కుమారి సంధ్యారాణి రాసిన ఈ ఉత్తరాన్ని నేను అనాలోచితంగా తెరచి చదవడం జరిగింది. అందుకు మరోసారి క్షమార్పణలు చెప్పుకుంటున్నాను. మూడు పేజీలున్న ఈ ఉత్తరం చివరి పేజీ ఖాళీగా ఉంటే, దానిమీదే ఈ ఉత్తరం రాసి, ఆ అమ్మాయి ఫోటోతో సహా మీకు పంపుతున్నాను.

విచిత్రం ఏమిటంటే, ఆ అమ్మాయిలాగే నేనూ మీ అభిమానినే! అంతేకాదు. ఆమెలాగే నేనూ మిమ్మల్ని మనసారా ప్రేమిస్తున్నాను. ఆరాధిస్తున్నాను! ఐతే, రూపురేఖ



ఆంధ్రభూమి సచిత్రవారపత్రిక

జన్మదిన ప్రత్యేక సంచిక

## రు. 5000 కథల పోటీ

ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక మరో కొద్ది నెల్లో అయిదో పుటినరోజు జరుపుకోబోతున్నది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రచయిత(్రు)లకు ఆకర్షణీయమైన బహుమతులను ఇవ్వదలిచాము.

### కథలపోటీ జన్మదిన సంచికకు ప్రత్యేక ఆకర్షణ

మొదటి బహుమతి రు 1500

రెండవ బహుమతి రు 1000

మూడవ బహుమతి రు 750

5 కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి

రు 350

### పోటీ నియమ నిబంధనలు

1. కథ పన్నెండు అరఠావులకు మించరాదు. (అరఠావు అంటే ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్ సైజుకి రెట్టింపు)
2. కాగితానికి ఒకవైపునే సిరాతో రాయాలి.
3. ఇతివృత్తం తెలుగువారి జీవితానికి సంబంధించినదై వుండాలి.
4. సొంత రచనలేగాని అనువాదాలు, అనుసరణలు పనికిరావు.
5. బహుమతి పొందని కథల్లో నచ్చినవాటిని ఆంధ్రభూమి సచిత్ర వార (మాస) పత్రికలో ప్రచురించే హక్కు మాకు వుంటుంది.
6. ప్రచురణకు స్వీకరించని కథలను త్రిప్పిపంపాలంటే స్టాంపులు అంటించిన చిరునామాగల కవరు తప్పనిసరిగా జత చేయాలి.
7. పోటీకి పంపించే రచనమీద కవరుమీద 'క థ ల పో టీ కి' అని స్పష్టంగా రాయాలి.
8. కథల ఎన్నిక విషయంలో తుది నిర్ణయం ఎడిటర్‌దే. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
9. ప్రతి కథ చివరా రచన తమ సొంతమేననీ. ప్రసారంకాని, ప్రచురణకాని కాలేదని హామీ వుండాలి.
10. కథ బాగున్నా పై నిబంధనలు పాటించకపోతే రచనలు పోటీకి పరిశీలించడం కుదరదు.
11. రచనలు—ఎడిటర్: ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36 సరోజినిదేవిరోడ్, సికింద్రాబాద్—500003 అనే చిరునామాకు పంపించాలి.

**పోటీ కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ**

**1982 మే 31**



**నిజమేనా**

"అమ్మా మనుషులు కోతుల్నుంచి పుట్టారని నాన్న అన్నారు నిజమేనా?" అడిగాడు బాబు వాళ్ళమ్మని.

"ఏమో నాయనా! మీనాన్నవేపు బంధువుల సంగతి నాకంతగా తెలీదు" అంది వాళ్ళమ్మ.

—ఎమ్. విమలాదేవి (విజయవాడ)

ల్లోనూ, మిగతా అదనపు ప్రత్యేకతల్లోనూ ఆమెకూ, నాకూ నక్కకీ, నాగలోకానికీ ఉన్న తారతమ్యం ఉంది!

ప్రస్తుతం నా వయసు పాతిక. సామాన్యమైన అందం! చామన ఛాయ. ఎత్తు అయిదు అడుగుల మూడంగుళాలు. పెద్దగా చదువుకోలేదు. స్కూల్ ఫైనల్ పాసయ్యాను. ఇంతవరకూ ఎటువంటి అందాల పోటీల్లోనూ పాల్గొనలేదు. హోమ్ సైన్స్ ఏమిటో తెలీకున్నా, ఇంటిని ఎలా చక్కదిదుకోవాలో బాల్యంనించీ అమ్మదగ్గర తర్ఫీదు పొందాను.

ఇంగ్లీష్, చైనీస్ డిషెస్ వండటం అటుంచి, వాటి పేర్లు కూడా నేనింతవరకూ విన్లేదు! ఐతే, అచ్చమైన భారతీయ వంటకాలు, ముఖ్యంగా తెలుగు పిండి వంటలు, పచ్చళ్ళు చాలా బాగా చేస్తానని బంధుమిత్రుల అభిప్రాయం! మా నాన్న గొప్ప బిజినెస్ మాగ్నెట్ కాదు. ఎ. జి. ఆఫీసులో అతి సామాన్యమైన హెడ్‌క్లర్క్.

నేనాయన ముద్దుల పట్టినీ కాను. ఇద్దరక్కయ్యలకూ, ముగ్గురన్నదమ్ములకూ నడిమి సోదరిని. ఓ సగటు ప్రభుత్వోద్యోగికి లక్షల ఆస్తి ఎక్కడుంటుంది చెప్పండి! కారు నడపడం అటుంచి, నేనింతవరకూ కార్లో కూర్చోడం కూడా ఎరుగను. పాప్ సంగీతం కోసం లక్షణం లాంటి చెవికోసుకోడం ఎందరో నాతు అర్థమై చావకున్నా, పెందరాళే సుబ్బులక్ష్మిగారి సుప్రభాతం వినడానికి తపించిపోతాను! ఈ మధ్య నా బరువు పది పౌన్లకన్నా కాస్త ఎక్కువే పెరిగి పోయింది.

కారణం, మరో మూడు మాసాల్లో నేను మీ బిడకు తల్లిని కాబోతున్నాను ప్రతి విషయంలోనూ ఆ అమ్మాయికీ, నాకూ ఇంత తేడా ఉన్నా ఈ లోకంలో మీ కు అత్యంత

ప్రియమైన స్త్రీ ని నేనే అని నాకు పూర్తి నమ్మకం ఉంది! అంత విశ్వాసం ఉండబట్టే, ఆ అమ్మాయి ఉత్తరంతో పాటు ఆమె ఫోటో కూడా పంపుతున్నాను మీకు! చూసి నవ్వుకోడానికీ, చెత్త బుట్టలో గిరాటెయ్యడానికీ....ఢిల్లీ టెస్ట్ మ్యాచ్ ముగియగానే విజయలక్ష్మితో మీరు క్షేమంగా ఇల్లు చేరాలని కోటి దేవుళ్ళకు మొక్కుతూ.

మీ భార్య దీపవే ✱

---

# దుందుభినామ సంవత్సర

# ఆంధ్రభూమి పంచాంగం

పంచాంగ కర్తలు: శ్రీ బిజుమళ్ళ సూర్యనారాయణశర్మ, శ్రీ వి. వి. రావ్

అనుకోకుండా పోయిన సంవత్సరం విడుదల చేసిన దుర్మతినామ సంవత్సర పంచాంగం పాఠకులనందరనూ ఎంతో ఆకర్షించింది. కొద్ది కాపీలే ముద్రించడం వలన కావలసినన్ని ప్రతులు అందించలేకపోయాము. పంచాంగాలు సరిపోక మా పాఠకులు ఏజంట్లు నిరుత్సాహ పడవలసి వచ్చింది. ఎంతోఆలస్యంగా విడుదల చేసినప్పటికీ అనుకోని విధంగా ఆదరణ లభించింది.

పాఠకుల కోరికపై ఈసంవత్సరం దుందుభినామ సంవత్సర పంచాంగాన్ని ఇంకా ఎక్కువ విశేషాలతో ఎక్కువ పేజీలతో డిసెంబరు నెలాఖరులోగా విడుదల చేస్తున్నాం. మా దుర్మతి పంచాంగం చూసినవారికి దుందుభినామ సంవత్సర పంచాంగం గురించి వేరే చెప్పనక్కరలేదు. అయినా అందులోమీకు అందివ్వబోయే ప్రత్యేక ఆకర్షణలను ఈ క్రింద వివరిస్తున్నాము.

సచిత్రంగా వివరించబడిన

1. గృహవాస్తుకు సంబంధించిన అనేక ముఖ్య విషయాలు.
2. దైనందిన జీవితంలో అంకెల ప్రభావం ఉదాహరణలతో
3. గృహప్రవేశ ముహూర్తం మొదలు వివాహాది శుభకార్యాలన్నింటికి శుభముహూర్తాలు విడివిడిగా
4. నిరయన లగ్నారంభకాలాలు.
5. హైదరాబాద్‌కు లగ్నాది ద్వాదశభావాలను కనుగొనడానికి నక్షత్ర కాలమానాదులతో కూడిన పట్టికలు.
6. నిరయన గ్రహస్ఫుటంతోపాటు జనవరి 1982 నుండి మార్చి 1983 వరకు ప్రతిదినం సాయన గ్రహస్ఫుట వివరాలు గ్రహ దృష్టి పట్టికలు.
7. చంద్రరాశి ఫలితాలు
8. జన్మదిన ప్రకారం ఒకొక్క రాశికి మాసాల వారీగా తేదీల వారీగా సూర్యరాశి ఫలితాలు.
9. పూజార్థం పత్రికలోనేగాక విడిగాకూడా శ్రీచక్రం పంచాంగంతోపాటు అందిస్తున్నాం
10. ఇవిగాక సాధారణ విషయాలు ఇంకా ఎన్నో.

ముందుగా మా ఏజంటుతో చెప్పిఉంచకపోతే మీకు ప్రతులు దొరకకపోవచ్చు కనుక వెంటనే మీ కాపీని మా ఏజంటువద్ద రిజర్వు చేసుకోండి. వెల ఎక్కువని చూడకండి! విలువ ఎంతనేది తెలుసుకోండి!

## దాదాపు 300 పేజీలు

## వెల 6 రూపాయలు

### విడిప్రతి రిజిస్టర్ పోస్టుద్వారా 9 రూపాయలు

సర్క్యులేషన్ మేనేజర్
దక్కన్ క్రానికల్ గ్రూప్
సికింద్రాబాద్-3